



అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకువస్తున్న దేవదాయశాఖ మంత్రి రామనారాయణరెడ్డి, మరో మంత్రి శ్రీనివాస్, ఘటంతో మంత్రి అనిత

పట్టు వస్త్రాలు సమర్పించిన దేవదాయశాఖ మంత్రి

విజయనగరం రూరల్/కల్చరల్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): పైడిమాంబకు దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయం వద్దకు మంగళవారం ఆయన చేరుకోగానే దేవదాయశాఖాధికారులు, వేద పండితులు, పలువురు ప్రజాప్రతినిధులు స్వాగతం పలికి తోడ్కొని వెళ్లారు. వేద పండితులు మంత్రి రామనారాయణరెడ్డికి శాస్త్రోక్తంగా తలపాగా చుట్టి ఆలయ మర్యాదల ప్రకారం పూజలు చేయించారు. అనంతరం మంత్రి పట్టు వస్త్రాలు అందజేశారు. హోంశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వంగలపూడి అనిత అమ్మవారి ఘటాలను తలపై పెట్టుకుని ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ప్రసాదాల నిర్వహణ, ఏర్పాట్లు తదితర అంశాలపై మంత్రులు కలెక్టర్ రామసుందర్‌రెడ్డితో చర్చించారు.



అమ్మవారి మొక్కు తీర్చేందుకు వెళ్తున్న మహిళ

సిరిమానోత్సవానికి హాజరైన భక్తజనం

సిరిమానుపై అమ్మవారి ప్రతిరూపంగా పూజారి వెంకటరావు



పైడిమాంబకు ప్రణమిల్లి

- అంబరాన్ని అంటిన సిరిమాను సంబరం
- అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు
- వర్షంలో తడుస్తూనే నిరీక్షణ
- 4.22 గంటలకు కదిలిన సిరిమాను
- మార్మోగిన పైడిమాంబ నినాదాలు

పైడితల్లి సిరిమాను సంబరం అంబరాన్ని అంటింది. భక్తకోటి జయజయధ్వానాల నడుమ సిరిమాను ముందుకు నడిచింది. ఎటు చూసినా భక్తజన సంద్రమే కనిపించింది. అమ్మవారి ప్రతిరూపంగా సిరిమాను అధిరోహించిన ఆలయ పూజారిని చూసేందుకు లక్షలాది మంది జనం హాజరయ్యారు. జై పైడిమాంబ అంటూ హోరెత్తించారు. సిరిమాను పైకి అరటిపండ్లను విసురుతూ భక్తిప్రపత్తులను చాటారు. అంతకుముందు వర్షంలో తడిసినప్పటికీ అమ్మవారి దర్శనం కోసం వేలాది మంది భక్తులు ఉన్నచోటే నిరీక్షించారు. ఇటు ఊరేగింపునకు సిరిమానును సిద్ధం చేసే సిబ్బంది, భక్తులు కూడా వాన పడుతున్నా ఏర్పాట్లలోనే తలమునకలయ్యారు. సాయంత్రం 4.22 గంటలకు సిరిమాను రథం ప్రారంభమైంది. ముందు పైడిమాంబ పరివారంగా భావించే అంజలి రథం, జాలరి వల, పాలధార, తెల్ల ఏనుగు నడవగా సిరిమాను చదురుగుడి నుంచి కోట వద్ద ఉన్న కోట శక్తిని తాకుతూ మూడు పర్యాయాలు తిరిగింది.

విజయనగరం/ రూరల్/ కలెక్టరేట్/ దాసన్నపేట/రింగురోడ్డు/కల్చరల్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి):

పైడితల్లి సిరిమానోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న భక్తులు సిరిమాను ఊరేగింపును కనులారా వీక్షించి పులకించిపోయారు. ఆలయ పూజారి బంటుపల్లి వెంకటరావు అమ్మవారి ప్రతిరూపంగా సిరిమానును అధిరోహించి అశేష భక్త జనానికి ఆశీస్సులు అందించారు. షెడ్యూల్ ప్రకారం జిల్లా యంత్రాంగం సిరిమానోత్సవాన్ని 3 గంటలకు ప్రారంభించాలని నిర్ణయించింది. వర్షం కారణంగా సాయంత్రం 4.22 గంటలకు సిరిమాను ఊరేగింపు మొదలైంది. 5.45 గంటల వరకూ సాగింది. అంతకుముందు హుకుంపేటలో సిద్ధమైన సిరిమాను, ఇరుసుమాను, ఇతర రథాలను మధ్యాహ్నం 1.30 గంటలకు చదురుగుడికి చేర్చారు. ఆలయ పూజారి వెంకటరావు హుకుంపేట నుంచి కాలినడకన చదురుగుడికి 2.45 గంటలకు చేరుకున్నారు. వేద పండితులు ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంప్రదాయ వస్త్రధారణలో తలపాగా ధరింపచేసి పూజారి వెంకటరావును సిరిమాను అధిరోహణకు సిద్ధం చేశారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజులు అక్కడే ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. మధ్యాహ్నం 3 గంటలకు సిరిమాను ఊరేగింపు ప్రారంభం అవుతుందని అధికారులు ప్రకటించడంతో అదే సమయానికి భారీ సంఖ్యలో భక్తులు ఇటు కోట, అటు గంటస్తంభం, అంబటి సత్తర్వు రోడ్డు, గురజాడ అప్పారావు స్వగృహం రోడ్డు వద్దకు చేరుకున్నారు. సిరిమానోత్సవం ప్రారంభానికి ముందు వర్షం పడడంతో ఏర్పాట్లకు స్వల్పంగా ఆటంకం కలిగింది. వర్షం తగ్గాక 4.22 గంటలకు సిరిమాను, రథాలు కదిలాయి. సిరిమాను తిరిగే రోడ్డంతా భక్తజనంతో రద్దీగా మారిపోయింది. మూడంచెల భద్రత ఉండడంతో అరటిపండ్లు, పువ్వులు సమర్పించేందుకు కొన్ని మార్గాల్లో అవకాశం లేకపోయింది. సిరిమాను ఊరేగింపు ఆసాంతం పైడిమాంబ నినాదాలు నింగిని తాకాయి.

- ఎప్పటిలాగే కోట బురుజుపై ఆలయ అనువంశిక ధర్మకర్త, గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు దంపతులు, ఆయన కుమార్తె ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, ఆనందగజపతిరాజు సతీమణి సుదా గజపతిరాజు, కుమార్తె ఊర్మిళ గజపతిరాజు తదితరులు సిరిమానోత్సవాన్ని తిలకించారు.



సిరిమాను ముందు నడుస్తున్న పాలధార బృందం



ఉత్సాహంగా కదులుతున్న తెల్ల ఏనుగు



కోట బురుజు పైనుంచి సిరిమానోత్సవాన్ని వీక్షిస్తున్న అశోక్‌గజపతిరాజు, మంత్రులు శ్రీనివాస్, అనిత



అంజలి రథాన్ని నడిపిస్తున్న భక్తులు, వలంటీర్లు





సిరిమాను ఊరేగింపులో జాలరి వల



అమ్మవారిని దర్శించుకుంటున్న అశోక్‌గజపతిరాజు దంపతులు



పర్యవేక్షిస్తున్న కలెక్టర్ రామసుందర్‌రెడ్డి, ఎస్పీ దామోదర్

రూ.1.8 కోట్లతో ఆలయం అభివృద్ధి

పైడి మాంబ ఆలయ అభివృద్ధి పనులను పండుగ ముగిసిన వెంటనే ప్రారంభించనున్నామని దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. ప్రభుత్వం తరుపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ (మిగతా 8వ పేజీలో..)

ఇది వైసీపీ నాయకుల చిచ్చు

- వారి వల్లే ప్రశాంత గ్రామంలో గొడవ
- వారి తీరుతో ఇబ్బందులు పడుతున్నాము
- ఆ పార్టీ సానుభూతి పరులకూ ఇక్కట్లు
- జమ్ము గ్రామస్థుల ఆవేదన
- దాడి ఘటనపై లోతుగా పోలీసుల దర్యాప్తు
- విశాఖపట్నం నుంచి ఫోరెన్సిక్ టీం రాక.. పరిశీలన

అది ప్రశాంతంగా ఉండే గ్రామం. రెండు ప్రధాన పార్టీల వర్గాలు ఉన్నా.. పండుగలు ప్రశాంతంగా జరుపుకునేవారు. ఎలాంటి గొడవలకు తావిచ్చేవారు కాదు. ఆదివారం కూడా దేవీ నిమజ్జనోత్సవం తొలుత టీడీపీ వర్గీయులు పూర్తి చేశారు. ఆ తర్వాత వైసీపీ నిమజ్జనోత్సవంలోనే గొడవ మొదలైంది. కొందరు ఆ పార్టీ నాయకులు పోలీసులపై రాళ్లు రువ్వారు. వాహనాన్ని కాలువలో తోసేశారు. ఈ ఘటనలు గ్రామస్థులను ఉలిక్కిపడేటట్లు చేశాయి. ప్రశాంతంగా ఉండే ఊరిలో చిచ్చు పెట్టారని వైసీపీ నాయకుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. పోలీసులు కూడా ఈ ఘటనలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఎందుకు దాడి చేశారు? ఎవరు ప్రోత్సహించారు? కీలక వ్యక్తులు ఎందరున్నారు? దాడిలో ఎందరు పాల్గొన్నారు?.. ఇలా అన్ని కోణాల్లో ఆరా తీస్తున్నారు.



దాడి ఆధారాల కోసం కారులో పరిశీలిస్తున్న ఫోరెన్సిక్ బృందం

గుర్ల, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): గుర్లలో జరిగిన ఘటనలకు వైసీపీ నాయకులే కారణమని ఆ గ్రామస్థులు మండిపడుతున్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో చిచ్చు పెట్టారని విమర్శించారు. వైసీపీ నాయకుల కారణంగా తమలాంటి వారు కూడా ఇబ్బంది పడుతున్నామని ఆ పార్టీ సానుభూతిపరులు ఆగ్రహం వ్యక్తం (మిగతా 8వ పేజీలో..)

తండ్రి వెంటే తనయుడు

- తండ్రి మృతి చెందిన 24 గంటల్లోనే కొడుకు మృతి



బాలకృష్ణ (ఫైల్)



అప్పలరాజు (ఫైల్)

రాజాం రూరల్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): తండ్రి మృతిచెందిన 24 గంటల్లోనే కొడుకు ప్రాణాలొదిలిన హృదయ విదారక ఘటన రాజాం మండలంలోని బొద్దాంలో చోటు చేసుకుంది. తండ్రి గుండెపోటుతో మృతి చెందగా అప్పటికే అనారోగ్యంతో ఉన్న కొడుకు తండ్రి మృతి చెందాడన్న బాధను తట్టుకోలేక ప్రాణాలు విడిచాడు. దీంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. ఆ వివరాలిలా ఉన్నాయి. ప్రముఖ డోలక్ విద్వాంసుడు, బొద్దాం గ్రామానికి చెందిన కొన్న బాలకృష్ణ (60)ఈనెల 5న రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆరున ఉదయం కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు పూర్తిచేశారు. ఇదంతా గమనించిన బాలకృష్ణ రెండో కుమారుడు అప్పలరాజు (32) తండ్రి మృతిని తట్టుకోలేక మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఒకే కుటుంబంలో 24 గంటల తేడాలో తండ్రీకొడుకు మృతిచెందడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. అప్పలరాజుకు ఏడాది క్రితమే వివాహమైంది. పెయింటింగ్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కాగా కొన్న బాలకృష్ణకు ముగ్గురు కొడుకులు. పెద్దకొడుకు హోంగార్డ్, చిన్నకొడుకు ఉపాధ్యాయుడు.

అమ్మో అక్టోబరు!

- గత ఏడాది డయేరియాతో మూల్యం
- ఈ ఏడాది వింత వ్యాధులతో విలవిల
- మరోసారి రాష్ట్రస్థాయిలో ఉమ్మడి జిల్లా పరిస్థితిపై చర్చ
- అప్రమత్తంగా లేని వైద్యఆరోగ్య శాఖ

రాజాం, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): అక్టోబరు వచ్చిందంటే ఉమ్మడి జిల్లా వ్యాధులతో వణుకుతోంది. గత ఏడాది డయేరియా పంజా విసిరింది. ఈ ఏడాది వింత వ్యాధులతో విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసుకునే స్థితిలో జిల్లా యంత్రాంగం లేకపోవడం ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై రకరకాల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యాధులకు కారణం నీటి కాలుష్యమని చెబుతున్నారు కానీ ఏటా ఇదే పరిస్థితి ఉన్నా నీటి కాలుష్యం నియంత్రించలేకపోతుండడం గమనార్హం. జిల్లాలో ఏటా సీజనల్ వ్యాధులు ముసురుకుంటున్నాయి. జ్వరపీడితులు, డయేరియా రోగులతో ఆస్పత్రులు నిండిపోతున్నాయి. వాస్తవానికి వర్షాకాలం నాటికి వైద్యారోగ్య శాఖ ముందస్తు (మిగతా 8వ పేజీలో..)

- గత ఏడాది అక్టోబరులో గుర్ల మండలాన్ని డయేరియా వణికించింది. ఏడుగురు వరకూ ప్రాణాలు కోల్పోయారు. పెనుబర్తి, కోటగండ్రేడు, గోషాడ, గుర్లలో వందలాది మంది డయేరియ బారిన పడ్డారు. అప్పట్లో ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది.
- ఉమ్మడి జిల్లాలోని కురుపాం గురుకుల ఆశ్రమ పాఠశాలలో ఇటీవల వందలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇద్దరు మృత్యువాత పడ్డారు. ప్రాణాంతక పచ్చకామెర్ల వ్యాధిబారిన పడి పెద్ద ఎత్తున విజయనగరం, విశాఖ ఆస్పత్రుల్లో చేరారు.





సిరి సంబరం

- పైడితల్లి సిరిమానోత్సవానికి పోటెత్తిన భక్తులు

ఉత్తరాంధ్రుల ఇలవేల్పు విజయనగరంలోని పైడితల్లి సిరిమానోత్సవానికి భక్తులు పోటెత్తారు. మంగళవారం సాయంత్రం ఉత్సవం ప్రారంభానికి కొద్దిసేపటి ముందు వర్షం కురిసినా.. కదలకుండా భక్తులు నిరీక్షించారు. సిరిమానోత్సవం ప్రారంభమైన సమయంలో 'జై పైడితల్లీ' అనే నినాదాలతో ఆ ప్రాంతం హోరెత్తింది. భక్తులతో పాటు కళాబృందాలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

-ఆంధ్రజ్యోతి బృందం









సిరిమానోత్సవంలో పోలీసుల బందోబస్తు







గుడి ఎదుట భక్తుల రద్దీ



ఆలయం వద్ద తోపులాట...



పరదా నీడలో వీక్షణం





వాటర్ ట్యాంక్ పైనుంచి సిరిమానును తిలకిస్తూ..



మజ్జిగ పంపిణీ చేస్తూ...



అమ్మవారి దర్శనానికి...

జనసంద్రమైన హుకుంపేట

- సిరిమాను దర్శనానికి క్యూ కట్టిన భక్తజనం



సిరిమానును తయారు చేస్తున్న వీధిలో...



పూజారి ఇంటివైపు వెళ్లే మార్గంలో క్యూ కట్టిన భక్తులు

విజయనగరం కల్చరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): పైడిమాంబ సిరిమానోత్సవం నేపథ్యంలో మంగళవారం ఉదయం హుకుంపేట ప్రాంతం భక్త జనంతో నిండి పోయింది. సిరిమానును దర్శించుకునేందుకు వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అధిక సంఖ్యలో మహిళలు హాజరై మొక్కుబడులు తీర్చుకున్నారు. పోలీసు బందోబస్తు మధ్య భక్తులు క్యూ లైన్లో వెళ్లి సిరిమానుకు ప్రత్యేక పూజలు చేశారు. పూజారి బంటుపల్లి వెంకటరావు నివాసం వద్ద సిరిమాను, ఇరుసుమాను, బెస్తవారి వల, అంజలి రథాలను దర్శించుకుని పూజలు చేశారు. అక్కడి చెట్టు వద్ద దీపాలు వెలిగించి పసుపు, కుంకుమలు సమర్పించారు. తెల్లవారు జాము నుంచి ఉదయం 11 గంటల వరకు ఇదే పరిస్థితి ఉంది. సిరిమాను దర్శనానంతరం పూజారి బంటుపల్లి వెంకటరావు నివాసానికి వెళ్లి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు..



భక్తులకు పులిహోరా పంపిణీ చేస్తూ..

విజయనగరం రూరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): పైడిమాంబ సిరిమానోత్సవానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక, పొరుగున ఉన్న ఒడిశా, ఛత్తీస్‌ఘడ్ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. వీరికి వివిధ స్వచ్ఛంద సంస్థలు విభిన్న రూపాల్లో సేవలు అందిస్తుంటాయి. వీరికి పులిహోర, బిర్యానీ, అన్నం, సాంబారుతో పాటు, స్వీట్స్, ఫ్రూట్స్, డ్రింక్స్, మంచినీరు, మజ్జిగ వంటివి అందించారు. ఈ విధంగా విజయనగరానికి చెందిన కుమార్ అండ్ కుమార్ ఫ్రెండ్స్, ఎస్‌బీఐ, రైస్‌మిల్లర్ల అసోసియేషన్, వ్యాపార సంస్థలు సేవలు అందించాయి.

గోవా గవర్నర్ అశోక్‌ను కలిసిన మంత్రి



విజయనగరం రూరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): గోవా రాష్ట్ర గవర్నర్ అశోక్ గజపతిరాజును మంగళవారం ఆయన నివాసంలో రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పైడిమాంబకు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను సమర్పించేందుకు మంగళవారం మంత్రి రామనారాయణరెడ్డి విజయనగరం వచ్చారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజును కలిశారు. వీరిరువురూ కాసేపు వివిధ అంశాలపై మాట్లాడుకున్నారు.

ఆకట్టుకున్న నేలవేషాలు..

సిరిమానోత్సవంలో భాగంగా మంగళవారం సాయంత్రం నేల వేషాలు, పులివేషాలు సందడి చేశాయి. మొక్కుబడులకు తీర్చుకునేందుకు పలువురు ఈ వేషాలు వేసి, పైడిమాంబ ఆలయానికి వెళుతుంటారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేషధారులు అంబటి సత్తర్వు రోడ్డు నుంచి మూడులాంతర్లు, గంటస్తంభం వరకూ సందడి చేశారు.

వర్షంలో తడుస్తూనే..

విజయనగరం/ విజయనగరం రూరల్/ కలెక్టరేట్/ దాసన్నపేట, రింగురోడ్డు/కల్చరల్

- సిరిమానోత్సవం ప్రారంభానికి ముందు ఎండ వేడిమి, ఉక్కబోత. అంతలోనే జోరున వర్షం. బయటకు వెళ్లడానికి అవకాశం లేకపోవడంతో జనం తడుస్తూ రోడ్లపైనే నిరీక్షించారు.
- వర్షం కురుస్తున్న సమయంలో పలువురు యువత డీసీసీబీ వద్ద తడుస్తూ, ఆటపాటలతో సందడి చేశారు.
- క్యూలైన్లో చిన్న పిల్లలకు బిస్కెట్లు, పాలు ఇవ్వలేదు. తాగునీరు మాత్రం సరఫరా చేశారు.
- సిరిమానోత్సవం జరిగే ప్రాంగణంలోకి అనధికారికంగా యువత రావడంతో నిర్వాహకులు ఇబ్బంది పడాల్సి వచ్చింది.
- వర్షం వచ్చిన సమయంలో అందరూ సెల్‌ఫోన్లు, మనీ పర్సులు తడవకుండా జాగ్రత్త పడ్డారు. కవర్ల కోసం వెతుకులాట ప్రారంభించారు. సాధారణ రోజుల్లో రూపాయికి అమ్మే కవర్ రూ.10కి విక్రయించారు.
- ఒక్క నిమిషంలో వీఐపీ బ్రేక్ దర్శనాల ప్రకటన మాటలకే పరిమితమైంది.
- ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కోసం ఏర్పాటు చేసిన వేదిక కూలిపోయిందన్న సమాచారం చర్చనీయాంశమైంది
- డీఐజీ గోపీనాథ్ జట్టీ కమాండ్ కంట్రోల్ రూంలో సీసీ కెమెరాలను పర్యవేక్షించారు. ఎస్పీ ఏఆర్ దామోదర్ సిరిమాను వెంట తిరిగి, బందోబస్తును పర్యవేక్షించారు.
- సిరిమాను తిరుగుతున్న సమయంలో ప్రాంగణంలో సెల్ఫీలు తీసుకునేందుకు పోటీ పడ్డారు.

నగరంలో జోరు వాన

- భక్తులకు తప్పని ఇక్కట్లు

విజయనగరం కలెక్టరేట్/రింగురోడ్డు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): నగరంలో మధ్యాహ్నం 3.20 గంటలకు జోరు వాన కురిసింది. మధ్యాహ్నం 3 గంటలకే సిరిమాను ప్రక్రియను ప్రారంభిస్తామన్న అధికారుల ప్రకటనకు ఇది ఇబ్బందిగా పరిణమించింది. మరోవైపు భక్తులు వర్షంలో తడవకుండా ఉండేందుకు సమీపంలోని షాపులు, భవనాల వద్ద తలదాచుకున్నారు. ఇక కొంత మంది యువకులు ఆ వర్షంలో సరదాగా ఆటలు ఆడుకున్నారు. ఉదయమంతా వేసవి తలపించే ఎండ ఉండడంతో భక్తులు కాస్తంత ఇబ్బంది పడ్డారు. మధ్యాహ్నానికి వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఆకాశం మేఘావృతమైంది. వెంటనే వర్షం కురిసింది. దీంతో సిరిమాను ఉత్సవాన్ని కాస్త ఆలస్యంగా ప్రారంభించారు.



వానలో తడుస్తూనే..

భక్తులకు దూరంగా..

విజయనగరం కల్చరల్/క్రైం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్రుల ఇలవేల్పు పైడిమాంబ సిరిమాను ఉత్సవాన్ని తిలకించడానికి లక్షలాదిగా భక్తజనం తరలివస్తారు. ఈ ఏడాది సిరిమాను తిరిగే ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి... కొన్ని మార్గాల్లో సిరిమానుకు అల్లంత దూరంలో భక్తులను నిలిపివేశారు. డీసీసీబీ కూడలి నుంచి గురజాడ అప్పారావు రోడ్డులో మూడెంచెల బారికేడ్లు దాటిన తరువాత భక్తులను నిలిపివేశారు. మూడు లాంతర్లు నుంచి అంబటి సత్తర్వు వేళ్లే మార్గం, కస్పా మార్గంలోనూ దూరంగానే నిలిపివేశారు. మూడులాంతర్లు నుంచి కోట వరకూ ఇరువైపున బారికేడ్లలో ఉన్న జనానికి సిరిమాను కనిపించలేదు. అనేక మంది భక్తులు సిరిమాను కనిపిస్తే అమ్మవారిని దర్శించినట్టు అవుతుందని భావించి... చాలా దూర ప్రాంతాల నుంచి వస్తారు. అటువంటి వారికి నిరాశే ఎదురైంది.



బారికేడ్లలో కనిపించని జనం



గురజాడ అప్పారావు రోడ్డులోని బారికేడ్లు



కస్పా రోడ్డులో..

బిల్లులు కాక.. పనులు సాగక

● అర్ధాంతరంగా నిలిచిపోయిన మరుగుదొడ్ల నిర్మాణాలు ● గ్రామ సచివాలయాలకు వచ్చే అర్జీదారులు, సిబ్బందికి అవస్థలు ● ఇదీ బొబ్బిలి మండలంలో పరిస్థితి


ఎం.బూర్జవలసలో నిలిచిపోయిన మరుగుదొడ్డి

బొబ్బిలి రూరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): బొబ్బిలి మండలంలోని పలు సచివాలయాల ఆవరణలో నిర్మించిన మరుగుదొడ్ల బిల్లులు కాకపోవడంతో పనులు ముందుకుసాగడంలేదు. ప్రస్తుతం పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో సచివాయాలకు వివిధ పనులపై వచ్చే అర్జీదారులు, అక్కడ పనిచేసే సిబ్బంది మరుగుదొడ్లు లేక అవస్థలకు గురవుతున్నారు. బొబ్బిలి డివిజన్‌లో 78 సచివాలయాలకు గాను వాటి పరిధిలో 63 మరుగుదొడ్లు మంజూరయ్యాయి. ప్రస్తుతం 21 మాత్రమే పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. బొబ్బిలి మండలంలో 22 సచివాలయాలకు గాను 17 మంజూరు చేయగా, కేవలం ఎనిమిది మాత్రమే పూర్తి చేశారు. మిగిలినవి వివిధ దశల్లో ఆగిపోయాయి.

ఇదీ పరిస్థితి

బొబ్బిలి మండలంలోని గ్రామ సచివాలయాలకు వచ్చే ప్రజలకు అత్యవసర సమయంలో అవస్థలు పడకుండా ఉండేందుకు మరుగుదొడ్ల నిర్మాణానికి గతప్రభుత్వంహయాంలో నిధులుమంజూరుచేశారు. ఒక్కోమరుగుదొడ్డి నిర్మాణానికి రూ. మూడు లక్షలు చొప్పున కేటాయించి వాటి పనులు అప్పటి అధికార పార్టీ నాయకులకు అప్పగించారు. అయితే పర్యవేక్షణ బాధ్యత గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులకు అప్పగించారు. అయితే అప్పటిపాలకుల నిర్లక్ష్యం వల్ల కాశిందొరవలస, పారాది, ఎం.బూర్జవలన, రంగరాయపురం తదితర గ్రామాల్లో సచివాయాల పక్కన మరుగుదొడ్ల నిర్మాణాలు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో అర్ధాంతరంగా ఆగిపోయాయి. కాగా గ్రామసచివాలయాల ఆవరణలో మంజూరు చేసిన మరుగుదొడ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విశ్వతేజ తెలిపారు.


పారాదిలో శ్లాబ్‌తో నిలిచిన మరుగుదొడ్డి

భార్య కళ్లెదుటే నదిలోకి దూకేశాడు

● బిటివాడ గ్రామానికి చెందిన యువకుడు నాగావళిలో గల్లంతు


జగదీష్ (ఫైల్)

వంగర అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): మండలంలోని బుషింగి వంతెనపై నుంచి నాగావళి నదిలోకి మంగళవారం సాయంత్రం ఓ యువకుడు భార్య కళ్లెదుటే దూకి గల్లంతయ్యాడు. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. వీరఘట్టం మండలంలోని బిటివాడకు చెందిన కల్లేపల్లి జగదీష్ చేపల వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. నిత్యం వంగర మండలంలోని మగ్గూరు వద్ద చేపలు కొనుగోలు చేసి విక్రయిస్తుంటారు. ఎప్పటిలాగే చేపలు విక్రయించి భార్యాభర్తలు మోటారు సైకిల్‌పై వస్తున్నారు. రుషింగి వంతెనపైకి రాగానే వాహనం పక్కన నిలిపివేశాడు. భార్య పార్వతీని వాహనంనుంచి కిందకి దింపి ఆమె కళ్లెదుటే నదిలో దూకేశాడు. దీంతో భార్య పార్వతీ కేకలు వేయడంతో సమీపంలోని కొందరు అక్కడకు చేరుకున్నారు. ఆ సమయంలో వర్షం కురుస్తుండడంతో అక్కడకు చేరుకున్న వారు ఏమీచేయలేకపోయారు. గ్రామస్థుల సమాచారం మేరకు వంగర పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. జగదీష్ వివరాలు ఆయన భార్యనుంచి సేకరించారు.నిత్యం అన్యోన్యంగాఉంటూ గరుగుబిల్లి మండలంలోని రాయివలస కేంద్రంగా చేపలవ్యాపారం చేసుకునే వారని, సాయంత్రం మగ్గూరు చేరుకుని వేకువజామున లేచి చేపలు మద్దువలస రేవులో కొనుగోలు చేసేవారని పలువురు తెలిపారు. అయితే జగదీష్ ఇటీవల దుర్గామాలధారణ చేసి విరమించాడు. తర్వాత మద్యం సేవించడంతో భార్య నిలదీయడం వల్ల నదిలో దూకినట్లు చెబుతున్నారు. కళ్లెదుటే భర్త గల్లంతుకావడంతో పార్వతీ రోదిస్తోంది.

చికిత్సపొందుతూ మహిళ మృతి

కొత్తవలస, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి):మండలంలోని చీపురువలసకు చెందిన ఓ మహిళ చికిత్సపొందుతూ మృతిచెందింది. గ్రామస్థుల కథనం మేరకు.. కొత్తవలస పంచాయతీలోని చీపురువలసకు చెందిన కొచ్చర్ల సత్యవతి (52) ఆవులను మేపేందుకు ఆదివారం తీసుకెళ్లింది. సాయంత్రం గ్రామ సమీపంలో గల విశాఖ -రాయపూర్ హైవే ప్రాంతంలో పిడుగుపాటు వల్ల అస్వస్థతకు గురైంది. దీంతో చికిత్స నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కు తరలింగా సోమవారం సాయంత్రం మృతిచెందింది.

రైతు సేవాకేంద్రంలో కంప్యూటర్ చోరీ

కురుపాం రూరల్, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): గుమ్మలోని రైతుసేవా కేంద్రంలో సోమవారం రాత్రి తాళం పగులగొట్టి కంప్యూటర్‌ను దొంగలు చోరీ చేశారు. మంగళవారం ఉదయంసేవాకేంద్రానికి వచ్చిన సిబ్బంది కార్యాలయ తాళం పగిలి ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై కురుపాం పోలీసులు కేసు నమోదు చేశారు.

గరివిడి చర్చిలో ..

గరివిడి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి):గరివిడి మెయిన్ రోడ్డులోగల బాప్టిస్టు చర్చిలో సోమవారం అర్ధరాత్రి చోరీకి యత్నించారు. ఉదయం చర్చి తెరవడానికి వెళ్లగా తాళాలు బద్దలు కొట్టిఉన్నాయి. కానుకల పెట్టెలోని (చర్చి హుండీ) సుమారు 20 వేల వరకు చోరీ జరిగినట్లు అంచనా వేస్తున్నట్లు చర్చి వర్గాలు తెలిపాయి. వెంటనే పోలీసులకు ఫిర్యాదుచేశారు.ఈ మేరకు ఏఎస్‌ఐ టీఎస్ఎస్ఎన్ రాజు సందర్శించి సీసీ ఫుటేజ్ కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఐదు కేజీల గంజాయి స్వాధీనం

పాచిపెంట, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): పి.కోనవలస చెక్‌పోస్టు వద్ద ఐదు కేజీల గంజాయితో ముగ్గురిని అరెస్టు చేశామని ఎస్ఐ కె.వెంకట సురేష్ తెలిపారు. ఎస్ఐకథనం మేరకు.. పి.కోనవలస చెక్‌పోస్టు వద్ద మంగళవారం జైపూర్ నుంచి ఆంధ్రా మీదుగా కాశీ వెళ్లేందుకు కాలినడకన ముగ్గురు చెక్‌పోస్టు దాటుతున్న సమయంలో వీరిని తనిఖీచేశారు. వారి వద్ద ఐదు కేజీల గంజాయి ప్యాకెట్ లభించింది. గంజాయిని జైపూర్ సమీపంలోని గుప్తేశ్వర్ ఏరియాలో కొనుగోలుచేశారు.వీరికి గంజాయి సేవించే అలవాటు ఉండడంతో సొంతానికి వినియోగించుకునేందుకు కొనుగోలు చేశారు. ఈమేరకు వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

రంగరాయపురంలో కూలిపోయిన ఇళ్ల పరిశీలన

లక్కవరపుకోట, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): రంగరాయపురంలో సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి రెండిళ్లు కూలిపోయినట్లు ఆర్ఐ సన్యాసిరావు తెలిపారు.వీఆర్‌ఏ సాయిరాంతో కలిసి దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు. చెలికాని దేముడమ్మ ఇల్లుగోడ కూలిపోయిందని, ఏడువాక అప్పారావు ఇల్లు పాక్షికంగా దెబ్బతిందని తెలిపారు. కూలిన ఇళ్లపై నివేదిక తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావుకు అందించామని తెలిపారు.

జీఎస్టీ 2.0పై విద్యార్థులకు అవగాహన


రాజాం: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు,అధ్యాపకులు

రాజాం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి):రాజాం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దూసి రామారావు ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0పై విద్యార్థులతో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మంజి షణ్ముఖరావు, మధు పాల్గొన్నారు,

● గుర్ల, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): గుర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.శ్రీనివాస్‌రావు, అధ్యాపకులు ఆదిత్య రమణ ఎకనామిక్స్ అధ్యాపకులు రవి పాల్గొన్నారు.

చెట్లు కూలడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాజాం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి):రాజాంవ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో విద్యుత్ వైర్లపై మూడు చెట్లు మంగళవారం మధ్యాహ్నం కూలిపోయాయి.దీంతో మధ్యాహ్నం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.బొబ్బిలి రోడ్డులోని గోపాలపురం సబ్‌స్టేషన్ నుంచి వస్త్రపురి కాలనీ, కంచరాం,రాజీయ్యపేట, ఆగూరు, అమరాం, దోసరి,రామినాయుడు వలస తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాచేస్తున్నారు.మధ్యాహ్నం కురిసిన వర్షానికి గాలులు వీయడంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో విద్యుత్ వైర్లపై మూడుచెట్లు విరిగిపడటంతో ఐదు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.విద్యుత్ సిబ్బంది చెట్లను తొలగించి సరఫరా పునరుద్ధరించి నాలోవొల్టేజ్ సమస్య వల్ల వినియోగదారులు ఇబ్బందులకు గురయ్యారు. కాగా చెట్లు విరిగిపడి వైర్లపై పడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని ట్రాన్స్‌కో ఏఈ కుమార్ తెలిపారు. వైర్లు సరిచేయడంలో జాప్యం కావడంతో ఇబ్బందులుఏర్పడ్డాయని, సిబ్బంది దగ్గరుండి చెట్లును తొలగించి వైర్లు సరిచేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారని చెప్పారు.

పీఏసీ చైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్యే లలితకుమారి


రామాంజనేయులుతో మాట్లాడుతున్న లలితకుమారి

శృంగవరపుకోట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): తిరుపతి పద్మావతి గెస్ట్‌హౌస్‌లో భీమవరం ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులను ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కలిశారు. ఈ సందర్భంగా ఎస్వీయూనివర్శిటీలో మూడురోజులపాటు జరగనున్న పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొననున్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

లక్కవరపుకోట,అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): పోషకాహారంతోనే ఆరోగ్య లభిస్తుందని వియ్యంపేట ఐసీడీఎస్ సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి తెలిపారు. గొల్జాంలో జాతీయపోషకాహార పక్షోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు ఆహారంగా తీసుకోవాలని తెలిపారు.

నేటి నుంచి ఆధార్ సేవలు

కొత్తవలస, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కొత్తవలస సబ్‌పోస్టల్ కార్యాలయం ఆధ్వర్యంలో బుధవారం నుంచి 11వతేదీ వరకు ఆధార్ సేవలను అందజేయనున్నట్లు ఎస్.కోట డివిజన్ పోస్టల్‌శాఖ ఇన్‌స్పెక్టర్ వి. సతీష్ తెలిపారు. బుధ, గురువారాల్లో కొత్తవలస-కే.కోటపాడురోడ్డులోగల ప్రగతి కళాశాలలో, 10,11 తేదీల్లో కొత్తవలస-ఎస్.కోట రోడ్డులోగల వాగ్దేవి కాలేజ్‌లోను ఆధార్ సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు.

నేడు, రేపు సర్పంచ్‌లకు శిక్షణ

శృంగవరపుకోట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): శృంగవరపుకోట మండల పరిషత్ కార్యాలయంలో బుధ,గురువారాల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లకు ఓవెన్ సోర్స్ రెవెన్యూ అన్న అంశంపై శిక్షణ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సతీష్ ఒకప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు విధిగా అందరూ హజరుకావాలని కోరారు.

రేపు సీజీఆర్ఎఫ్

చీపురుపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): చీపురుపల్లి ఆర్ఈసీఎస్ ప్రధాన కార్యాలయం వద్ద గురువారం వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక(సీజీఆర్ఎఫ్) నిర్వహించనున్నట్లు ఈపీడీసీఎల్ డీఈ పి. త్రినాథరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిదినుంచి మధ్యాహ్నం రెండు గంటలవరకూ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ సత్యనారాయణ వినియో గదారుల నుంచి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు.

ఉపాధి పనుల గుర్తింపు

వేపాడ,అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): గ్రామ సభల్లో ఉపాధి హామీ పనులు గుర్తింపు, గ్రామ పంచాయతీల అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలపై సూచనలుసలహాలు తీసుకున్నట్లు ఎంపీడీవో సీహెచ్ సూర్యనారాయణ తెలిపారు. వేపాడలో నిర్వహించిన గ్రామ సభలో ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 29 పంచాయతీల్లో సర్పంచ్‌లఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శులు గ్రామ సభలు నిర్వహించినట్లు చెప్పారు.

అమ్మవార్లకు అలంకరణ


అమ్మవారికి నిమ్మకాయలతో అలంకరించిన దృశ్యం

భోగాపురం,అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుడివాడ పంచాయతీలో గల ముత్యాలమ్మ, తోగలమ్మ అమ్మవార్లను మంగళవారం భక్తులు భక్తిశ్రద్ధలతో అలంకరించారు. ముత్యాలమ్మ, అమ్మవార్లను నిమ్మకాయలు, తులసి పత్రి మాలలుగా తయారు చేసి అలంకరించారు.

గౌరీపరమేశ్వరుల నవరాత్రులు

కొత్తవలస, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గులివిందాడలో గౌరీపరమేశ్వరుల నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దశాబ్దాలుగా గ్రామంలో నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన గవరకుటుంబ సభ్యులు గౌరీదేవిని తమ ఇంటి ఆడపడుచుగా భావించి ఏటా తొమ్మిదిరోజులపాటు ఉత్సవాలను నిర్వహిస్తారు. తొమ్మిదో రోజుఅమ్మవారికి మంగళవాయిద్యాలతో రకరకాల పిండి వంటలతో పారె, చీర సమర్పించి నిమజ్జనం నిర్వహిస్తారు.


కొలువుదీరిన గౌరీపరమేశ్వరులు


విజయనగరం రూరల్: పైడిమాంబను దర్శించుకుంటున్న డీసీసీబీ చైర్మన్ నాగార్జున, సీఈవో ఉమామహేశ్వరరావు


విజయనగరం దాసన్నపేట/ కలెక్టరేట్: దర్శనానికి వెళుతున్న బొత్స సత్యనారాయణ

పైడిమాంబకు భక్తి శ్రద్ధలతో పూజలు

● ప్రముఖుల దర్శనం ● స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వితరణ

జిల్లాకు చెందిన ప్రముఖులు పైడిమాంబను మంగళవారం దర్శించుకున్నారు. పైడిమాంబ సిరిమానోత్సవం పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే అధికారులు, ప్రజాప్రతినిధులు దర్శించుకుని పూజలునిర్వహించారు. ఈసందర్భంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కాగా పలు స్వచ్ఛందసేవా సంస్థల ఆధ్వర్యంలో భక్తులకోసం తాగునీరు, అన్నదానం తదితర వితరణ కార్యక్రమాలు ఏర్పాటుచేశారు.

వేదిక కుంగడాన్ని రాజకీయంగా చూడొద్దు

విజయనగరం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి):సిరిమానోత్సవం పురస్కరించుకుని శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆశీనులైన వేదిక కొద్దిగా కుంగడాన్ని రాజకీయంగా చూడవద్దని, అనుకోకుండా ఈ సంఘటన జరిగిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సామర్థ్యానికి మించి వేదికపైకి బొత్స అనుచరులు ఎక్కడంవల్ల ఒక్కసారిగా ఒరిగిందనిపేర్కొన్నారు. సిరిమానోత్సవానికి ముందు వర్షం కురవడం, వేదిక ప్రాంతం తడిచిపోవడం వల్ల స్టేజ్ కుంగిందని తెలిపారు. కాగా వర్షం వల్ల వేదిక ఒరిగిందే తప్ప, అంతకు మించి దీని వెనుక ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదని డీసీసీబీ అధ్యక్షుడు నాగార్జున తెలిపారు.

ఆలయం వద్ద ఏర్పాట్ల పరిశీలన

విజయనగరంఉత్సవాలు, పైడిమాంబ తొలేళ్లు, సిరిమానోత్సవాలు అందరి సమన్వయంతో విజయవంతంగా జరిగాయని మంత్రులు అనిత, కొండపల్లి శ్రీనివాస్, కలెక్టరు రామసుందర్‌రెడ్డి, ఎస్పీ ఏఆర్ దామోదర్ పేర్కొన్నారు. జిల్లా అధికారులు, ప్రజలకు, స్వచ్ఛంద సేవా సంఘాల పత్రినిధులకు, వీటిలో భాగస్వామ్యులు అయ్యే వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి దర్శనం అనంతరం మంత్రులు ఆలయం వద్ద వున్న ఏర్పాట్లను పరిశీలించారు.

ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

విజయనగరం దాసన్నపేట/ కలెక్టరేట్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): పైడిమాంబ ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఉండాలని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆకాంక్షించారు. విజయనగరంలోని మూడులాంతర్ల వద్దగల చదురుగుడి గల పైడిమాంబను బొత్స సత్యనారాయణ, ఆయన సతీమణి మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మీ, కుమారుడు సందీప్‌తో పాటు వైసీపీ నాయకులు దర్శించుకున్నారు.పైడిమాంబకు బొత్స కుటుంబ సభ్యులు పట్టువస్త్రాలు సమర్పించారు.ఈసందర్భంగా ఆలయం వెలుపల విలేకరులతో మాట్లాడుతూ వేదిక మార్పుపై స్పందించాలని కోరగా, ఆయన తిరిస్కరించారు. పండుగ పూట రాజకీయాలు గురించి మాట్లాడనని తెలిపారు. పండుగ, ఉత్సవాల నిర్వహణకు వ్యాపారులు, ప్రముఖులు ఏ విధంగా దోపిడీకి గురయ్యారో పండుగ తరువాత మాట్లాడతానని చెప్పారు.

దర్శించుకున్న డీసీసీబీ చైర్మన్

విజయనగరం రూరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): సిరిమానోత్సవంలో భాగంగా మంగళవారం మూడులాంతర్లు వద్ద ఉన్న పైడిమాంబ చదురుగుడిలో అమ్మవారిని డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున, డీసీసీబీ సీఈవో సీహెచ్ ఉమామహేశ్వరరావు, పలువురు పీఏసీఎస్ అధ్యక్షులు దర్శించుకున్నారు.

రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

విజయనగరం కలెక్టరేట్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): విజయనగరంలో సిరిమానోత్సవంపురస్కరించుకుని రెవెన్యూఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో భక్తులకు రెవెన్యూ కళ్యాణ మండపంలో అన్నదానకార్యక్రమం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా కలెక్టరు రామసుందర్‌రెడ్డి రెవెన్యూ ఉద్యోగుల సేవలను అభినందించారు. కార్యక్రమంలో డీఆర్వో శ్రీనివాసామూర్తి, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తాడ్డి గోవింద్ పాల్గొన్నారు.

బొడ్డవరలో గ్రామసభ రసాభాస

● భూములిచ్చినా ఉపయోగంలేదని వాపోయిన జిందాల్ నిర్వాసితులు


గ్రామసభలో నిలదీస్తున్న మహిళలు

ఎస్.కోట రూరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): బొడ్డవరలో మంగళవారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగామారింది.ఈసందర్భంగా జిందాల్ నిర్వాసితులు మాట్లాడుతూ పరిశ్రమలు ఈ ప్రాంతంలో వస్తాయని చెప్పి 18 ఏళ్ల కిందట తమతో భూములు ఇప్పించారని, ఇప్పుడు అందులో ఎటువంటి పరిశ్రమలు రాలేదని, దీంతో కొత్తగా పెట్టే పరిశ్రమల్లోతమకు న్యాయం జరుగుతుందాఅని ప్రశ్నించారు.పరిశ్రమపేరుతో తీసుకున్న తమ భూములు వెనక్కి ఇవ్వాలని 108 రోజులుగా పోరాటం చేస్తుంటే తమను చులకనగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జిందాల్ రైతులకు న్యాయం చేయాలని కోరిన సమయంలో కొంతమంది వారికి వ్యతిరేకంగా మాట్లాడడంతో మహిళలు తిరగబడ్డారు. తమకు అండగా ఉండి న్యాయంచేయాల్సిన వారు వ్యతిరేకంగా మాట్లాడడంపై జిందాల్ నిర్వాసితులు మండిపడ్డారు. ఈ సందర్భంగా భూములు కోల్పోయిన వారు మాట్లాడుతూ జిందాల్‌కు భూములిచ్చినా ఎటువంటి ఉపయోగం లేకుండాపోయిందని వాపోయారు.అవాంఛనీయ ఘటనలో జరగకుండా సీఐ నారాయణమూర్తి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఎంపీపీ సోమేశ్వరరావు, సర్పంచ్ మీనా, ఎంపీటీసీ లక్ష్మి పాల్గొన్నారు.

భూములు కొనుగోలు చేయవద్దు

భూములు తమకు ఇవ్వాలని జిందాల్ నిర్వాసితులు అన్ని విధాలుగా పోరాటం చేస్తున్నారని, తొందరపడి పారిశ్రామికవేత్తలు ఆ భూములను కొనుగోలు చేయవద్దని ఏపీ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ కోరారు.మంగళవారం బొడ్డవర వద్ద జిందాల్ నిర్వాసితులు చేస్తున్న రిలే దీక్షల్లో పాల్గొన్నారు.

ఆశావర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలి

● సీఐటీయూ జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ

వేపాడ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి):ఆశావర్కర్లను ఉద్యోగులుగా గుర్తించి,రాజకీయ వేధింపులుఆపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని బొద్దాంలో ఏర్పాటు చేసిన ఆశావర్కర్ల సమావేశంలోఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్పొరేట్లుచెప్పినట్టు చట్టాల్లో మార్పులు తేవడమేకాకుండా,పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల హక్కును హరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.విశాఖలో జరగనున్న సీఐటీయూ జాతీయ మహాసభలు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో సీఐటీయూ పూర్వ జిల్లా కార్యదర్శి చల్లా జగన్ ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు గాడి అప్పారావు పాల్గొన్నారు.

భూ రీసర్వే కచ్చితంగా నిర్వహించాలి

రేగిడి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి):భూముల రీసర్వే ప్రక్రియ కచ్చితంగా నిర్వహించాలని తహసీల్దార్ కృష్ణలత పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని తాటిపాడులో నిర్వహిస్తున్న భూసర్వేప్రక్రియను పరిశీలించారు.కార్యక్రమంలో వీఆర్వో నారాయణరావు, శంకరరావు,సర్వేయర్లు లక్ష్మణరావు,వాసుదేవరావు, జయకిరణ్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

రేగిడి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి నాణ్యమైన విద్యను బోధించాలని ఎంఈవో వరప్రసాదరావు కోరారు. మంగళవారం మండలంలోని లచ్చన్నవలస ఎంపీపీ పాఠశాలలో విద్యార్థుల వర్క్‌బుక్కుల కరక్షన్‌తో పాటు ఉపాధ్యాయుల హ్యాండ్‌బుక్కుల నిర్వహణను పరిశీలించారు. ఆయన వెంట ఎంఈవో కార్యాలయ అకౌంటెంట్ సూర్యారావు ఉన్నారు.

వసతిగృహాలపై దృష్టి సారించాలి

కొత్తవలస, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): గురుకులాలు, వసతిగృహాల్లో జ్వరాలు, పచ్చకామెర్లు ప్రబలుతుండడంతో దృష్టిసారించాలని, మంచినీటికి సంబంధించి పరీక్షలను నిర్వహించాలని ఆర్‌బీఎస్‌కే జిల్లా కో-ఆర్డినేటర్ వీవీబీ సుబ్రహ్మణ్యం తెలిపారు. మంగళవారం వియ్యంపేట పీహెచ్‌సీలో వైద్యాధికారి అధ్యక్షతన ఆసుపత్రి సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో జ్వరాలు, పచ్చకామెర్లు సంభవించే అవకాశాలు ఉండడం వల్ల అప్రమత్తంగా ఉండాలని సూచన చేశారు. కార్యక్రమంల వైద్య సిబ్బంది నరసింహరావు, పద్మావతి, ఈశ్వరరావు, ఆశజ్యోతి, సత్యారావు, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

రైతుబజారుకు స్వచ్ఛాంధ్ర అవార్డు

శృంగవరపుకోట అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎస్.కోట రైతు బజారుకు జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర అవార్డు లభించింది. ఈమేరకు హోంమంత్రి వంగలపూడి అనిత, ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రైతుబజారు ఎస్టేట్ అధికారి కె.సంతోష్‌కు అవార్డును అందజేశారు.

లంపీస్కిన్ వ్యాధిపై అవగాహన

లక్కవరపుకోట,అక్టోబరు7(ఆంధ్రజ్యోతి):మండలంలోని లచ్చంపేట రైతులకు పశువైద్య శాఖ అధికారులకు పశువులకు వచ్చే గాలికుంటు, లంపీస్కిన్ వాధులపై అవగాహనకల్పించారు. మంగళవారం మల్లివీడు పశువైద్యాధికారి ఎస్.సత్యనారాయణ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు.ఈ సంద ర్భంగా కొత్తవలస సబ్ డివిజన్ పశువైద్యసహాయ సంచాలకులు కన్నం నాయుడు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పశువులను తనిఖీచేసి మందులు అందజేశారు.96 పశువులు తనిఖీలకు వచ్చినట్లు సత్య నారాయణ తెలిపారు. కార్యక్రమంలో డీఎల్ డీఏ వైద్యులు జగదీష్, దెందేరు పశు వైద్యులు అరుణకిరణ్, సర్పంచ్ భూమిరెడ్డి, యర్రయమ్మ పాల్గొన్నారు.

చెరువు గట్ల ఆక్రమణ

● నాసిరకం మట్టివేయడంతో లీకులు ● భోగాపురంలో బురదలోనే తాగు నీటిని పట్టుకుంటున్న మహిళలు


సింగాన చెరువు లీకవడంతో బురదలో నీరు పట్టుకొంటున్న మహిళలు

భోగాపురం,అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): భోగాపురంలో జాతీయరహదారి నుంచి పంచాయతీ కార్యాలయానికి వెళ్లే దారిలోగల రెండుచెరువు గట్లు లీకవుతుండడంతో రహదారులపై నీరు చేరి బురదమయమవుతున్నాయి. ఇక్కడి చెరువు గట్లు ఆక్రమణకు గురవుతున్నాయి. వీటిపై నాసిరకం మట్టి వేసి కొందరు నిర్మాణాలు చేపడుతున్నారు.ఆక్రమించిన స్థానికులు గట్లు చదునుచేసి సొంత అవసరాలకోసం వినియోగిస్తున్నారు. ప్రధానంగా గట్లపై వర్షానికి కొట్టుకుపోయేలా మట్టి వేయడం, పటిష్ఠంగా ఉండేలా ఏర్పాట్లు చేయకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు నీరుచేరడంతో లీకవుతున్నాయి.దీంతో చెరువుల్లో నీరురహదారులపైకి చేరుతోంది.ఈనేపథ్యంలో సమీపంలో ఉన్న తాగు నీటికొళాయిల పరిసరాలు బురద నీటితో నిండిపోతున్నాయి.ఆ బురదలోని నీటిలోనే పట్టుకొని తాగాల్సివస్తోందని మహిళలువాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువుగట్టుపై ఆక్రమణలను తొలగించి లీకులులేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పైడిమాంబకు ప్రణమిల్లి

(ఐదో పేజీ తరువాయి)

రూ.కోటి 80 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. ఈనిధుల్లో కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్)కింద రూ.కోటి 44 లక్షలు, మిగ తా నిధులను ప్రభుత్వం విడుదల చేయనుందన్నారు. ఈ నిధులతో పైడిమాంబ ఆలయం పునః నిర్మాణంతో పాటు అంతరాలయం, ప్రాకార మండపం, అనివెట్టి మండపం పునఃనిర్మాణ పనులు చేపడ్తామని, వాటికి మాన్సాస్ ఛైర్మన్, గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు ఈనెల 9న శంకుస్థాపన చేస్తారన్నారు. వచ్చే పండుగ లోపు ఈ పనులన్నీ పూర్తి చేసి, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నట్టు చెప్పారు. అభివృద్ధి పనులకు సంబంధించి ఇప్పటికే నిధులు కేటాయించడం, టెండర్లు పిలవడం, డీపీఆర్ రూపొందించడం వంటి కార్యక్రమా లు పూర్తయ్యా యన్నారు. ఇంకా అవసరమైతే చుట్టుపక్కల వున్న స్థలాలను కూడా గుర్తించాలని, ఇందుకు అవసరమైన ప్రణాళికతో ముందుకు సాగాలని ఆలయ ఈవో శిరీషాను ఆదేశించారు. ఆయన వెంట ఇతర మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనా యుడు, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు పాల్గొన్నారు.

కుంగిన బొత్స వేదిక..

పైడిమాంబ సిరిమానోత్సవాన్ని వీక్షించేందుకు పాత కో-ఆపరేటివ్ బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, ఆ యన కుటుంబ సభ్యులు, వైసీపీ నాయకులు కూర్చున్న వేదిక కుంగి పోయింది. దీంతో కూర్చున్నవారంతా కిందకు జారిపోయారు. వేదిక మీద నిర్దేశించిన జనం కంటే ఎక్కువ మంది ఉండడం.. ఇదే సమయంలో వర్షం పడడంతో బల్లలు కిందకు కుంగిపోయి కూర్చున్న వారంతా కిందకు జారినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులు, బొత్స అనుచ రులు వెంటనే అప్రమత్తమై సహకరించారు. ఎవరికీ ఎటువంటి అపా యం కలగలేదు. ఈ ఘటన జరిగిన చోట విధి నిర్వహణలో ఉన్న ఎస్ఐ అశోక్‌తో పాటు మరో చిన్నారి స్వల్పంగా గాయపడ్డారు. ఏటా బొత్స కుటుంబ సభ్యులతో పాటు అనుచరులు, వైసీపీ నాయకులు డీసీసీబీ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చసిన వేదికపై ఆశీనులయ్యేవారు. ఈ ఏడాది డీసీసీబీ ఛైర్మన్ అందుకు అనుమతించలేదు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద రాజకీయ నాయకుల పర్యటనలొద్దని చెప్పారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు, వైసీపీ నాయకుల కోసం పాత అర్బన్ బ్యాంకు ఆవరణలో ప్రత్యేకంగా జిల్లా అధికార యంత్రాంగం వేదికను ఏర్పాటు చేసింది. వేదిక ఆవరణం వర్షానికి నానిపోవడం, మెత్తటి నేల కావడం, పరిమితికి మించి సభ్యులు వేదిక మీదకు రావడంతో ఒక్కసారిగా వేదిక కుంగింది.

స్వల్ప తొక్కిసలాట..

సిరిమానోత్సవంలో స్వల్ప తొక్కిసలాట చోటుచేసుకుంది. ఓ అధికారి కారు అకస్మాత్తుగా రోడ్డుపైకి రావడంతో బారికేడ్ల దగ్గరగా ఉన్న భక్తులు ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. అక్కడ ఎక్కువ సంఖ్యలో భక్తులు ఉండటంతో కంగారు పడి పరుగులు తీశారు. అక్కడే ఉన్న ఓ మహిళ కిందపడి గాయపడింది. భక్తులు ఆమెను చికిత్సకోసం ఆసుపత్రికి తరలించారు.

బందోబస్తు ఏర్పాటు చేశారుగానీ..

సిరిమానోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రానికి సుమారు 2600 మందితో బందోబస్తు ఏర్పాటు చేశారు కానీ భక్తులను ఎక్కడికక్కడే నిలిపివేశారు. సోమవారమే కోటవద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి చిన్నదారి మాత్రమే విడిచిపెట్టారు. దీంతో ఘటాలు సమర్పించేవారు, మహిళా భక్తులు, చిన్నారులు, వృద్ధులు ఇబ్బంది పడ్డారు. మంగళవారం నాటి పరిస్థితి మరీ దారుణంగా మారింది. అన్నిచోట్ల దిగ్బంధం చెయ్యడంతో వేలాదిమంది భక్తులు సిరిమానును ప్రత్యక్షంగా చూడలేక వెనుతిరిగారు. సిరిమాను తిరిగే రోడ్డుకు దూరంగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. పోలీస్ అధికారులు, సిబ్బంది బంధువులను మాత్రం రాజమార్గంలో విడిచి పెట్టారనే విమర్శలు వినిపించాయి.

అమ్మో అక్టోబరు!

(ఐదో పేజీ తరువాయి)

చర్యలు చేపట్టేది కానీ ఈ ఏడాది ఆ ప్రణాళిక కొరవడింది. దీనికితోడు గ్రామాల్లో పారిశుధ్య పనులు నిలిచిపోవడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. వ్యాధులు పెరుగుతున్నాయి. వైద్య ఆరోగ్య శాఖ తూతూ మంత్రపు చర్యలకే పరిమితమవుతోందన్న విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. ఉమ్మడి జిల్లాలో జిల్లా కేంద్రాస్పత్రితో పాటు పార్వతీపురంలో ఏరియా ఆస్పత్రి ఉంది. 11 సామాజిక ఆస్పత్రులు, 60 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు) ఉన్నాయి. వేలాది మంది వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఏటా వర్షాకాలం ముందస్తుగా సీజనల్ వ్యాధులు ఎదుర్కోవడంపై ప్రణాళిక సిద్ధం చేసేవారు. ప్రమాదకర జ్వరాలు, వ్యాధుల నియంత్రణకు ఎలా ముందుకెళ్లాలి అన్నదానిపై ఉన్నతస్థాయిలో సమీక్షించేవారు. ఆస్పత్రుల్లో అన్నిరకాల మందులు అందుబాటులో ఉంచేవారు. ఎందువల్లో కాని ఈ ఏడాది యంత్రాంగం పెద్దగా పట్టించుకోలేదన్న విమర్శలున్నాయి.

నదులు కలుషితం

ఉమ్మడి జిల్లాలో నాగావళి, చంపావతి, వేగావతి, సువర్ణముఖి తదితర నదులు ఉన్నాయి. నదుల తీర గ్రామాల్లో ఇప్పటికీ ఒక దురాచారం నడుస్తోంది. బహిరంగ మలవిసర్జనతో పాటు నదులు, వాగుల నీటిని ఇంటి అవసరాలకు వాడుతున్నారు. అలాగే చెత్తను నదుల్లో పారబోస్తున్నారు. చాలా గ్రామాలకు శ్మశానవాటికలు లేవు. దీంతో నదీ గర్భంలోనే మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహిస్తుంటారు. మరోవైపు జంతువులు చనిపోయినా వాటి కలేబరాలను నదిలోనే పూడ్చుతుంటారు. ఈ కారణంగా నదుల్లో నీరు కలుషితం అవుతోంది. అదే నీరు భూగర్భ జలాల్లో ప్రవేశించి ప్రజారోగ్యానికి తీరని హాని చేస్తోంది. వాస్తవానికి తాగునీటి బోర్లలో ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు చేయాలి. ఎక్కడా చేస్తున్న దాఖలాలు లేవు. అసలు నీటి పరీక్షలు ఎవరు చేస్తారో తెలియని స్థితిలో చాలా మంది ప్రజలున్నారు. ప్రజారోగ్యం విషయంలో వైద్య ఆరోగ్య శాఖది ఎంత బాధ్యతో.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ సైతం క్రియాశీలకంగా వ్యవహరించాలి. జిల్లాలో వీటి మధ్య సమన్వయం కొరవడుతోంది.

పారిశుధ్య పనులు లేక..

వైసీపీ హయాంలో గ్రామాలు దారుణంగా దెబ్బతిన్నాయి. కనీసం పారిశుధ్య పనులు చేపట్టడానికీ వీలులేని పరిస్థితి. కొన్ని చిన్న పంచాయతీల్లో కనీస స్థాయిలో కూడా నిధులు లేవు. కేంద్రం అందించే ఆర్థిక సంఘ నిధులు కూడా వివిధ పద్దుల కింద, ఇతర బకాయిలకు సర్దుబాటు చేశారు. విజయనగరం జిల్లాలో 777 పంచాయతీలు .. పార్వతీపురం మన్యంలో 451 పంచాయతీలుండగా వీటిలో కొన్ని మాత్రమే సొంతంగా నిధులు సర్దుబాటు చేసుకునేవి. మిగతావి గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నాయి. కనీసం పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించుకోలేని స్థితిలో కొన్ని గ్రామ పంచాయతీలున్నాయి. కాగా పాలకవర్గాల పదవీకాలం ముగుస్తుండడం, రాజకీయ కారణాలతో సర్పంచ్‌లు కూడా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

ప్రజారోగ్యంపైనే దృష్టి

ప్రజారోగ్యమే మా లక్ష్యం. గత అనుభవాల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాం. ప్రజలు కూడా సహకారం అందించాలి. ముఖ్యంగా వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతను పాటించాలి.

- జీవనరాణి, డీఎంహెచ్‌వో, విజయనగరం

ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ కమిషన్ ఛైర్మన్ తనిఖీ


పాలకొండ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను మంగళవారం రాత్రి ఫుడ్ కమిషన్ ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడారు. మెనూపై ఆరా తీశా రు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ప్రిన్సిపాల్‌ను సూ చించారు. విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు.

వాటర్ క్లోరినేషన్ యంత్రం అందజేత

బొబ్బిలి రూరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం భాగ స్వామ్యంతో అమెరికాకు చెందిన గివ్ వెల్ స్వచ్ఛంద సంస్థ మంగళవారం జగన్నాథపురానికి వాటర్ క్లోరినేషన్ యంత్రం అందజేసింది. కార్యక్ర మంలో సర్పంచ్ బొద్దల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు రౌతు తిరుపతిరావు, చింతలబెలగం తౌడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గౌరీపౌర్ణమి వేడుకలు

బొబ్బిలి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో గౌరీ పూర్ణమి వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. మహిళలు గౌరీ వ్రతాలు, నందన్నకు పూజలు నిర్వహించారు. స్థానిక చిక్కాల వీధి, దేవాంగుల వీధి, మల్లమ్మపేట, పాత బొబ్బిలి, గొల్లపల్లి తదితర ప్రాంతాలలో నందన్న వేడుకలు ప్రారంభమయ్యాయి. నందిపై కొలుదీరిన పార్వతీ పరమేశ్వరుల విగ్రహాలను మేళతాళాలతో ఊరేగించారు.



బొబ్బిలి దేవాంగుల వీధిలో..



కలవరాయిలో..



చిక్కాలవీధిలో నందన్నకు పూజలు

●బొబ్బిలి రూరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) మండలంలో గౌరీ పౌర్ణమి సందర్భంగా నందన్న ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మేళతాళాలతో నందన్న, శివ పార్వతుల విగ్రహాలను ఊరేగింపుగా తీసుకు వచ్చి మండపాల్లో కొలువుదీర్చారు. ఐదు నుంచి తొమ్మిది రోజుల పాటు నందన్న ఉత్సవాలను నిర్వహించనున్నారు. మహిళలు కలశాలతో దీపారాధన చేశారు.

విద్యుత్ తీగలపై విరిగిపడిన చెట్ల కొమ్మలు

బొబ్బిలి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో సోమవారం రాత్రి ఈదురుగాలులకు బొబ్బిలి-పార్వతీపురం రహదారిలో చెట్లు విరిగిపడ్డాయి. అవి విద్యుత్ తీగలపై పడటంతో ఎక్కడికక్కడ తెగిపడ్డాయి. దీంతో పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తీగలపై పడిన చెట్ల కొమ్మలను సంబంధిత శాఖ సిబ్బంది తొలగించే ఏర్పాటు చేశారు. విద్యుత్ తీగలను సరిచేసినట్టు విద్యుత్ ఏఈ సాంబశివరావు తెలిపారు.



తీగలపై చెట్టు కొమ్మలను తొలగిస్తున్న దృశ్యం

సీజేఐ గవాయ్‌పై దాడి హేయం

బొబ్బిలి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి గవాయ్‌పై న్యాయవాది దాడికి పాల్పడం అత్యంత హేయమని కారుణ్య, రోటరీ సంస్థల ఛైర్మన్ జేసీ రాజు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీజేఐపై జరిగిన దాడిని ప్రతీ భారతీయుడు ఖండించాలని కోరారు. ఈ దాడి మన న్యాయ వ్యవస్థ, రాజ్యాంగ స్ఫూర్తిపైన జరిగినట్లేనన్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని, దీని వెనుక ఉన్న శక్తులెవరో నిగ్గు తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. అవాంఛనీయ ఘటన జరిగినప్పుడు జస్టిస్ గవాయ్ వ్యవహరించిన తీరు, ఆయన మనో నిబ్బరాన్ని దేశ ప్రజలు హర్షిస్తున్నారన్నారు.

ప్రతిఒక్కరూ కళ్లను సంరక్షించుకోవాలి

తెర్లాం, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ కళ్లను సంరక్షించుకోవాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి పెద్దింటి వంశీకృష్ణ అన్నారు. సకాలంలో కంటి పరీక్షలు నిర్వహించు కోవాలని సూచించారు. మంగళవారం ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా అంధత్వ నివారణ సంస్థ, జాగృతి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా తెర్లాంలో అవగాహన కార్యక్రమం నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్లు దాటిన వారు కంటి పరీక్షలు నిర్వహించుకోవడం తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డి స్వాతి, బి.భాస్కర్, ఎస్.వసంతరావు తదితరులు పాల్గొన్నారు.



కళ్ల సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న వైద్యుడు

జీఎస్టీపై విస్తృత ప్రచారం

రామభద్రపురం, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ రేట్లపై పంచాయతీల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో రత్నం తెలిపారు. మంగళవారం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. గత నెల 22 నుంచి ఈ నెల 18 వరకు ఒక్కో అంశంపై పాఠశాలలు, వైద్యం, వెలుగు, ఎస్‌హెచ్‌జీ గ్రూపుల ద్వారా ప్రచారం చేపడుతు న్నామ న్నారు. ఏయే వస్తువులకు ఎంత జీఎస్టీ తగ్గిందనే విషయంపై అవగా హన కల్పిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కరపత్రాల ద్వారా ప్ర చారం చేస్తున్నామన్నారు. సమావేశంలో మండల పరిషత్ ఏవో సన్యాసి రావు, జూనియర్ అసిస్టెంట్ చిట్టూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జీఎస్టీపై అవగాహన ర్యాలీ

●బాడంగి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మంగళవారం జీఎస్టీ 2.0పై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్-2 పీవో డి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఎంఈవో తనిఖీ

బొబ్బిలి రూరల్, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): కలవరాయి, కోమటిపల్లి మధ్యలోని మహాత్మా జ్యోతీబా పూలే పాఠశాలను మంగళవారం ఎంఈవో గొట్టాపు వాసుదేవరావు తనిఖీ చేశారు. 'రేషన్ బియ్యంతో వంట' శీర్షికతో సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి డీఈవో డీఈవో మాణిక్యాలనాయుడు స్పందించారు. ఎంఈవో వాసుదేవరావును విచారణకు ఆదేశించారు. దాంతో ఆయన పాఠశాలను సందర్శించి రేషన్ బియ్యం ఎవరు పంపిణీ చేశారు? కూరగాయలను ఎవరు పంపిణీ చేస్తున్నారన్న అంశాలపై ఆరా తీశారు. ఈ నెల 4న ప్రభుత్వం నుంచి రేషన్ బియ్యం పాఠశాలకు పంపిణీ జరిగిందని, ప్రస్తుతం వాటినే విద్యార్థులకు వినియోగిస్తున్నట్టు గుర్తించారు. శుద్ధ జలాన్ని విద్యార్థులకు సరఫరా చేయాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా వసతి గృహాన్ని నిర్వహించాలని ఎంఈవో ఆదేశించారు. ఆహారం, విద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఎంఈవో వాసుదేవరావు తెలిపారు.



బియ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గ్రామసభల్లో కొత్త పనుల గుర్తింపు

రామభద్రపురం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం కింద కొత్త పనులు గుర్తింపునకు గ్రా మ సభలు నిర్వహిస్తున్నామని ఏపీవో గొలగాని త్రినా థరావు తెలిపారు. మంగళవారం స్థానిక ఉపాధి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒక్కో పంచాయతీలో 3 నుంచి 4 రోజుల పాటు గ్రామ సభలు నిర్వహించి కొత్త పనులను గుర్తిస్తామ న్నారు. టెక్నికల్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సచి వాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో గ్రా మానికి అవసరమైన పనులు చేపట్టేందుకు తీర్మాని స్తామన్నారు. గ్రామ సభల్లో జాబ్ కార్డుల అప్‌డేట్, సామాజిక తనిఖీల్లో గుర్తించిన అభియోగాలు, తీసుకున్న చర్యలపై చర్చిస్తామన్నారు. సమావేశంలో కంప్యూటర్ ఆపరేటర్ విజయలక్ష్మి ఉన్నారు.

ఆదాయ వనరులను పెంచుకోండి

బొబ్బిలి రూరల్, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): పంచాయతీలు సొంతంగా ఆదాయాన్ని సమకూర్చు కునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో అల్లు భాస్కరరావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రెండోరోజు ఓన్ సోర్స్ రెవెన్యూపై సర్పంచ్‌లు, పంచా యతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద పంచాయతీల్లో ప్రజల వాణిజ్య అవసరాలను గుర్తించి పంచాయితీ స్థలాల్లో షాపుల నిర్మాణం చేపట్టి అద్దెకు ఇవ్వాలన్నారు. ఆదాయం సమకూర్చుకునేందుకు ఇలా ఇతర మార్గాలను అన్వేషించాలని సూచించారు. పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే పన్నులు సక్రమంగా వసూలు చేయాలన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గణపతి, గణేష్, రాజేశ్ పాల్గొన్నారు.

ఇది వైసీపీ నాయకుల చిచ్చు

(ఐదో పేజీ తరువాయి)

చేస్తున్నారు. ఈ గ్రామంలో ఆదివారం రాత్రి దేవీ నిమజ్జనం సందర్భంగా ఘర్షణ చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. టీడీపీ, వైసీపీ వర్గాలు వేర్వేరుగా కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోగా.. ప్రశాంతంగా నిర్వహించు కోవాలని పోలీసులు సూచించారు. అయినా ఇరువర్గాలు గొడవకు దిగారు. అక్కడే ఉన్న పోలీసులపై వైసీపీ వైసీపీ వర్గీయులు దాడి చేశారు. ఈ కేసుకు సంబంధించి చీపురుపల్లి సీఐ శంకరరావు గ్రామానికి వెళ్లి నిందితులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలిస్తుండగా.. వైసీపీ సర్పంచ్ ప్రోద్బలంతో ఆ పార్టీ కార్యకర్తలు పోలీసు వాహనంపై రాళ్ల దాడికి దిగారు. పోలీసు అధికారులు ఉన్న వాహనాన్ని కాలువలోకి తోసేశారు. అనంతరం వారిపై కూడా దాడి చేశారు. ఈ ఘటనలకు సం బంధించి పోలీసులు 25 మందిపై కేసులు నమోదు చేశారు. ఇప్పటి వరకు 20 మందిని అరెస్టు చేశారు.

దాడి ఘటనపై పోలీసుల సీరియస్

పోలీసులపై వైసీపీ నాయకుల దాడిని అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. జమ్ము గ్రామంలో మంగళవారం సీఐ శంకరరావు, ఎస్ఐ నారాయణ రావుతో పాటు ఫోరెన్సిక్ టీం సభ్యులు పర్యటించారు. కారు అద్దాలుపగిలిన ఘటన వద్ద పరిశీలించారు. అలాగే గ్రామంలోకి పోలీసు లు వెళ్లారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ అన్నారు. ప్రజల్లో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కాగా వైసీపీ నాయకుల దాడిని తీవ్రంగా తీసు కున్న పోలీసులు.. కేసుల దర్యాప్తును వేగవంతం చేశారు. అన్ని రకాల ఆధారాలను సేకరిస్తున్నారు. దాడి కేసుల దర్యాప్తు అధికారి అయిన చీపురుపల్లి సీఐ శంకరరావు సాంకేతిక ఆధారాలను సేకరించేందుకు ఫోరెన్సిక్ నిపుణులను తీసుకువచ్చారు. విశాఖపట్నం నుంచి వచ్చిన వీరు జమ్ము గ్రామానికి వెళ్లి కీలకమైన ఆధారాలను సేకరించారు. ఈ కేసుల్లో ఇప్పటికే 20 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం సెంట్రల్ జైలుకు పంపించారు. మిగిలిన నిందితులను కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని, ఈ రెండు కేసులలో ఇంకా లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉందని సీఐ తెలిపారు.

నిర్మానుష్యంగా గ్రామం

వైసీపీ నాయకుల దుశ్చర్యతో జమ్ము గ్రామం నిర్మానుష్యంగా మారింది. ఎవరూ కూడా ఇళ్లలోంచి బయటకు రావడం లేదు. మహిళలు, చిన్న పిల్లలు మాత్రమే కనిపిస్తున్నారు. చాలావరకు పురుషులు ఇతర ప్రాంతాలకు వెళ్లినట్లు తెలుస్తోంది. భయంతో చాలామంది వారి బంధువుల ఇంట్లో తలదాచుకుంటున్నారు. గ్రామంలో కొన్నిచోట్ల వృద్ధులు కూర్చుని ఘటన గురించి చర్చించుకోవడం కనిపించింది. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో వైసీపీ నాయకులు చిచ్చు పెట్టారని, వారి వల్లే గొడవ జరిగిందని వారు అన్నారు. గ్రామంలోకి వచ్చిన పోలీసులపై దాడి చేయడం మంచికాదని వారు అభిప్రాయపడ్డారు. నాయకుల కారణంగా అమాయకులైన వైసీపీ సానుభూతిపరులు కూడా చాలామంది ఇబ్బంది పడుతున్నారని వారు తెలిపారు. గొడవల వల్ల గ్రామానికి ఒరిగేదేమీలేదంటున్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని, దేవి నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకునే వారమని అన్నారు. ఇప్పుడు వైసీపీ నాయకుల కారణంగా తమ గ్రామానికి చెడ్డపేరు వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు రాజా కళాశాలలో స్పేస్ వాక్

బొబ్బిలి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలలో భాగంగా స్థానిక రాజా ఆర్.ఎస్.ఆర్.కె.రంగారావు కళాశాలలో బుధవారం స్పేస్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే బేబీనాయన ము ఖ్యఅతిథిగా పాల్గొని అంతరిక్ష వారోత్సవాలను ప్రారంభించనున్నారు. మూ డు రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమాన్ని సంబంధించిన ఏర్పా ట్లు పూర్తయ్యాయని ప్రిన్సిపాల్ సీహెచ్.వీరేంద్రకుమార్ ఓ ప్రకటనలో తెలి పారు. శ్రీహరి కోటకు చెందిన ఎస్ఎంపీసీ, ఎస్‌డీసీ, షార్ డిప్యూటీ డైరెక్టరు జి.రమేష్ అధ్యక్షతన జరిగే ముఖాముఖి అనంతరం స్పేస్ వాక్ కార్య క్రమాన్ని డీఎస్పీ భవ్యారెడ్డి ప్రారంభిస్తారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

సస్యరక్షణపై రైతులకు అవగాహన

బొబ్బిలి రూరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) - పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఏవో మజ్జి శ్యామ్‌సుందర్ అన్నారు. కాశిందొరవలసలో మంగళవారం ఏవో మజ్జి శ్యామ్‌సుందర్ పర్యటించారు. పత్తి, వరి పంటల సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పొలాలలో నిలిచిన నీటిని చిన్న కాలువల ద్వారా బయటకు మళ్లించాల న్నారు. కార్యక్రమంలో ఉద్యానవన సహాయకుడు చొక్కాపు అప్పల నాయుడు, రైతులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank | నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి పొందిన ("సౌకర్యం") తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను **అక్టోబర్ 18, 2025**న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం - https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: అద్దంకి	
758462002498	షేక్ ఖాదర్ మస్తాన్
758457000213	బతిని శ్రీధర్‌బాబు
శాఖ పేరు: ఆదోని	
068762019265	రాజు బోయ
068762018583	లక్ష్మన్న తలారి
068762019268	రాజు శేఖర్ జి
శాఖ పేరు: ఆకివీడు	
440862000843	[illegible] శివ
440862000844	మల్లారెడ్డి నాగప్రశాంత్
శాఖ పేరు: అమలాపురం	
044162009994	[illegible]
శాఖ పేరు: భీమవరం	
070462004460	వడుచూరి నాగేశ్వరరావ్
శాఖ పేరు: బొబ్బిలి	
395662000399	బేవర శ్రీనివాసరావ్
శాఖ పేరు: బొమ్మయ్యగారి పల్లె	
284457000024	ఎస్ మునీర్ బాషా
శాఖ పేరు: చీరాల	
238662001809	కదుముల పాండు రంగారావు
శాఖ పేరు: డి.ముప్పవరం	
307062000730	గుమ్మల ప్రసాద్
శాఖ పేరు: దర్శి	
782962000466	మాచవరపు ఆంజనేయులు
శాఖ పేరు: డోన్	
794957000008	మన్నె సుదర్శన్ రావ్
శాఖ పేరు: గాజువాక	
110862005629	రామారావ్ గుండ
శాఖ పేరు: గొల్లపూడి, ఆంధ్రప్రదేశ్	
363062004645	దావలి సుభద్రదేవి
శాఖ పేరు: గుంటూర్ - పట్నంబజార్	
058957000125	సంధ్య మ్యాచింగ్ సెంటర్
శాఖ పేరు: జంగారెడ్డిగూడెం	
053457000518	మంగెన సత్య దుర్గా చంద్రరావ్
053462018606	మంగెన సత్య దుర్గా చంద్రరావ్
053457000503	కృష్ణ జ్యోతి మంగెన
053457000517	కృష్ణ జ్యోతి మంగెన
శాఖ పేరు: జలకల్లు	
307462001444	రెంటల వెంకటేశ్
307462001437	పాలపర్తి వెంకటేశ్వర్లు
శాఖ పేరు: కనిగిరి	
069862012102	కత్తులపల్లి భాస్కర్ రెడ్డి
శాఖ పేరు: కొవ్వూర్	
377962003670	వేణు కుమార్ తాతపూడి
శాఖ పేరు: కర్నూల్	
027957000651	సి పాండు రంగ
027962020180	మహ్మద్ రిజ్వాన్
027962019325	కురువ లక్ష్మణ
శాఖ పేరు: కర్నూల్ - సి క్యాంప్	
756762002112	దూదేకుల మునీర్ బాష
శాఖ పేరు: మాచెర్ల, ఆంధ్రప్రదేశ్	
377062003504	అంజిరెడ్డి అరికట్ల
శాఖ పేరు: మంగళగిరి	
384662001350	గాలి కొండా రెడ్డి

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: నాయుడుపేట	
069462009493	శ్రీ హరి ఎస్
శాఖ పేరు: నర్సరావుపేట	
067962023329	విజుకొండ హేమంత్
శాఖ పేరు: నారాయణపురం	
450057000028	యలిశెట్టి శ్రీనివాసు
శాఖ పేరు: నెల్లూర్ - స్టోన్‌హౌస్ పేట్	
789062000210	అన్నం సాయి శ్రావణి
శాఖ పేరు: నెల్లూరు - వేదయపాలెం	
250357000007	గేదెపట్ల ప్రుద్వీ తేజ
శాఖ పేరు: ఓలేరు	
422162001679	[illegible]
శాఖ పేరు: ఒంగోలే	
131362008693	తాటికొండ సంజీవ్ రెడ్డి
శాఖ పేరు: పాలకొల్లు	
070562007064	రవి కుమార్ కొలబాతుల
శాఖ పేరు: పలమనేర్, ఆంధ్రప్రదేశ్	
363162002437	ఎ నవీన్
363162002208	రేవతి కె
363162002212	కె జి మోహన్ కుమార్
శాఖ పేరు: పంచలింగ	
306562001418	[illegible]
శాఖ పేరు: పార్వతీపురం	
070162016257	మండ సూర్యనారాయణ
శాఖ పేరు: పెద్ద టేకూర్	
285762000816	షేక్ చాంద్ బాష
శాఖ పేరు: పెద్దాపురం	
067862013463	మహాలక్ష్మి కుర్దాస్
శాఖ పేరు: ప్రొద్దుటూర్	
067557000270	బోరెడ్డి పెద్ద వరదారెడ్డి
శాఖ పేరు: పుట్టూరు - ఆంధ్రప్రదేశ్	
200457000266	కె ప్రవీణ్
శాఖ పేరు: రాజమండ్రి	
631557003611	పేపకాయల సీతారాము
శాఖ పేరు: రామచంద్రాపురం	
048362016201	అనల కొండలరావ్
శాఖ పేరు: రామబిల్లి	
440262000938	యెర్రంశెట్టి దుర్గారావ్
శాఖ పేరు: రణస్థలం	
744062001397	[illegible]
శాఖ పేరు: రాయచోటి	
395757000037	కృష్ణం సంతోష్
శాఖ పేరు: శ్రీకాకుళం - అరసవల్లి రోడ్	
550162000006	కొనడ రాజ్యలక్ష్మి
శాఖ పేరు: సూళ్ళూరుపేట్	
456457000036	[illegible] యాదవ్
శాఖ పేరు: తెనాలి	
253157000106	నర్ర రమా మోహన్‌రావ్
శాఖ పేరు: తెనాలి - చెంచుపేట	
532257000010	టేకటి చైతన్య
శాఖ పేరు: తిరువూర్	
395962001807	షేక్ ఇమామ్‌సాహెబ్
శాఖ పేరు: విజయవాడ	
630657004086	మణి కుమార్ పి
630662125006	[illegible] బాబు కె
శాఖ పేరు: విజయవాడ - కె టి రోడ్	
534262000050	సయ్యద్ నిజాముద్దీన్
534262000051	సయ్యద్ నిజాముద్దీన్
శాఖ పేరు: విజయవాడ - ఏలూరు రోడ్	

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
180362002743	దొనెపూడి శ్రీ చరణ్
180362002282	దొనెపూడి శ్రీ చరణ్
180362002748	శ్రీ చరణ్ దొనెపూడి
180362002889	నెరుసు శివ ప్రసాద్ రావ్
శాఖ పేరు: విశాఖపట్నం - సుజాతనగర్	
428262001324	జరీముబీన బేగం మొహ్మద్
శాఖ పేరు: విశాఖపట్నం - యందద	
479157000023	పాండురంగారావ్ పేరూరి
శాఖ పేరు: విశాఖపట్నం - మధురవాడ	
240562001562	తుంబలి దినేష్ పట్నాయక్
240557000004	కొత్తకోట మాలతి
శాఖ పేరు: విశాఖపట్నం - కుర్మనపాలెం	
437957000012	సిమ్మ సంతోష్ కుమార్
శాఖ పేరు: వోమంగి	
307262002683	వంచదార్ల వి వి సత్య శివ మణి కుమార్
శాఖ పేరు: ఒంటిమిట్ట	
211262001047	మద్దెల రమేష్ బాబు
శాఖ పేరు: వుయ్యూరు, ఆంధ్రప్రదేశ్	
375962002373	[illegible]
శాఖ పేరు: యెర్రగుంట్ల	
131062006858	నాగేశ్వరరెడ్డి కొమ్ము
శాఖ పేరు: బెంగళూరు - కుదులు రోడ్	
722657000002	హేమంత్ కుమార్ పి
శాఖ పేరు: బెంగళూరు - మరతల్లి	
141762004653	సి రెడ్డిప్రసాద్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్ - లంగర్‌హౌస్	
236457000015	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - చందానగర్	
058862007424	దయకుమల్లి మురళీ కృష్ణ
శాఖ పేరు: హైదరాబాద్ - కొత్తగూడ	
176957000030	నగం రవి తేజ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్ - సంజీవరెడ్డి నగర్	
007562021581	గణేష్ సాంబశివ రావ్
శాఖ పేరు: హైదరాబాద్ - శేరిలింగంపల్లి	
131762003264	కుంచపు భార్గవి
శాఖ పేరు: కొరపల్లి	
220657000070	మంచనపల్లి రాజేశ్వరరావ్
శాఖ పేరు: నర్సంపేట్	
092162025097	బండారి ప్రభాకర్
శాఖ పేరు: రోబర్ట్‌సన్ పేట్ - Kgf	
784362000798	[illegible]
శాఖ పేరు: సత్తుపల్లి	
792562000350	మరికంటి పవన్ కళ్యాణ్
శాఖ పేరు: సిద్దిపేట్	
069157000050	[illegible]
శాఖ పేరు: సిరిసిల్ల, తెలంగాణ	
363262007094	బురుగుపల్లి శివకృష్ణ
శాఖ పేరు: ఉప్పల్	
222362001271	కె భాగ్యలక్ష్మమ్మ

తేది: 08.10.2025

ప్రదేశము: అనకాపల్లి, అన్నమయ్య, బాపట్ల, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, గుంటూరు, కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణా, కర్నూలు, నంద్యాల, ఎన్టీఆర్, పల్నాడు, పార్వతీపురం మన్యం, విజయనగరం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీకాకుళం, చిత్తూర్, తిరుపతి, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, వై.యస్.ఆర్, కరీంనగర్, ఖమ్మం, కూకట్‌పల్లి, మహబూబ్‌నగర్, మెదక్, పైలవరం.

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున